క్లుప్తంగా

పాఠశాలల తనిఖీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్ గ్రామపంచాయతీ ఆవాసం పడమటితండాలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం డీఈఓ అశోక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండింటిలో రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జి.కవిత, ఆయా బుజ్జమ్మ పాల్గొన్నారు.

సీబీఎస్ఈ సిలబస్ బోధించాలి

అర్వపల్లి : ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ బోధించాలని తెలంగాణ గురుకులాల ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ గురుకులాల్లో బ్రహ్మకుమారీస్, ఆదిత్య బిర్లా ఫౌండేషన్‌లతో కార్యక్రమాలు చేపట్టే యోచనను విరమించుకోవాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, క్రీడాసామగ్రిని అందుబాటులో ఉంచాలని అన్నారు. సన్నబియ్యం భోజనం అందించాలని, పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని, సొంత భవనాలను నిర్మించాలని కోరారు.

మైక్‌సెట్ బహూకరణ



మైక్‌సెట్ బహూకరిస్తున్న పూర్వవిద్యార్థులు

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తి జెడ్పీహెచ్ఎస్‌కు 1998–1999 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం రూ.10వేల విలువగల మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడారు. ఇటీవల జరిగిన సిల్వర్‌జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మడవెల్లి శ్రవణ్‌కుమార్ పాఠశాలకు మైక్‌సెట్ కావాలని కోరగా పూర్వ విద్యార్థుల సహకారంతో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పుల్లయ్య, పూర్వ విద్యార్థులు గోపగాని రమేష్, ముత్యం రమేష్, కోట సతీష్, భూక్య రవికుమార్, అన్నెబోయిన రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

సంపద వనాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



సంపద వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అర్వపల్లి : సంపద వనాలపై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని గోపాల్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన సంపద వనాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సంపద వనాల్లో నాటిన ప్రతి మొక్కనూ పరిరక్షించాలన్నారు. మొక్కలు ఎండిన చోట కొత్తగా మళ్లీ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ చిలుక ఉపేందర్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, టీఏ యాదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ గంగ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ పోరాటంతోనే దివ్యాంగుల్లో వెలుగులు



మాట్లాడుతున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి

సూర్యాపేట : మంద కృష్ణ మాదిగ పోరాటం.. లక్షల మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం, మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్నలు అన్నారు. బుధవారం వికలాంగుల హక్కుల జిల్లా అధ్యక్షుడు చింత సతీష్ అధ్యక్షతన వికలాంగుల పోరాట సమితి 17వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, వీహెచ్‌పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఎర్ర వీరస్వామి, బొజ్జ వెంకన్న, గ్యార కనకయ్య, వీరెల్లి బాబు, జహీర్‌బాబా, నయీం, కర్నాటి జయకృష్ణ, చింతా సాంబయ్య, కొరివి సైదులు, మిద్దె సైదులు, వీరమళ్ల యాదగిరి, కంకణాల శ్రీనివాస్, కృష్ణమూర్తి పాండవులు, లింగయ్య, రామ్‌కుమార్, సంతోష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నైట్‌హాల్ట్ బస్సు ప్రారంభం

అర్వపల్లి : సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి అర్వపల్లి మీదుగా తిరుమలగిరికి కొత్తగా నైట్‌హాల్ట్ బస్సును ఏర్పాటు చేశారు. రాత్రి వేళలో సూర్యాపేట నుంచి జనగామ రూట్లో తిరుమలగిరికి బస్సు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రయాణికుల వినతి మేరకు నైట్‌హాల్ట్ బస్సును ఏర్పాటు చేశారు. ఈ బస్సు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు సూర్యాపేట కొత్తబస్టాండ్‌లో బయలుదేరి అర్వపల్లి మీదుగా తిరుమలగిరికి రాత్రి 9.15 గంటలకు చేరుతుంది. ఉదయం 5.30 గంటలకు తిరుమలగిరి నుంచి వెళ్తుంది.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ



అర్వపల్లి : తిమ్మాపురంలో ఇంటింటి సర్వే చేస్తున్న వ్యవసాయ అధికారులు



నాగారం : ఫణిగిరిలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఓ కృష్ణకాంత్



పెన్‌పహాడ్ : రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ అనిల్‌కుమార్



నూతనకల్ : రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఓ మురళిబాబు

అర్వపల్లి : రేషన్‌కార్డు లేని వారి రుణమాఫీ నిలిచిపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తిమ్మాపురంలో కుటుంబ నిర్ధారణ కోసం వ్యవసాయ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ అందరికీ వస్తుందని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెండోట గణేష్, ఏఈఓ నేరెళ్ల సత్యం, రైతులు అన్నపూర్ణ, కాంతారావు, చంద్రకళ, మహేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రేషన్ కార్డు లేకపోవడంతో రైతు రుణమాఫీ కాని 12 మంది రైతు కుటుంబాల వివరాలను సేకరించినట్లు మండల వ్యవసాయ అధికారి సీహెచ్.నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ అధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి సర్వే చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వెంకట్‌రెడ్డి, లక్ష్మీచైతన్య పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఇంటింటి సర్వే

ఆత్మకూర్ (ఎస్) : పంట రుణమాఫీకి సంబంధించి కుటుంబ నిర్ధారణ కోసం మండల వ్యవసాయ శాఖ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ఏపూరులో మండల వ్యవసాయ అధికారి దివ్య బుధవారం రుణమాఫీ కాని రైతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 613 మందికి కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉందని తెలిపారు. నిర్ధారణ అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివమూర్తి, బాలాజీ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పంట రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రైతు పోర్టల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. కుటుంబంలోని సభ్యులు వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ ఫారంను నింపి మండల వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఈ నెల 29న పెన్‌పహాడ్, మాచారం, 30న అనంతారం, 31న పొట్లపహాడ్, సెప్టెంబర్ 2న అనాజిపురం, రాజపేట, 3న దోసపహాడ్, 4న నాగులపహాడ్, 5న చీదెళ్ల, 6న గాజులమల్కాపురం, 8న సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం, 9న ధర్మాపురం, 10న భక్తాళాపురం, 11న లింగాల, 12న దూపహాడ్ గ్రామాల్లో రైతుల కుటుంబ నిర్ధారణ సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

నాగారం : అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి పి.కృష్ణకాంత్ అన్నారు. బుధవారం ఫణిగిరిలో రైతు రుణమాఫీపై ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడారు. రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి సీఎల్ డబ్ల్యూ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీను, శ్వేత పాల్గొన్నారు.

రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

పెన్‌పహాడ్ : ప్రభుత్వం ప్రకటించిన రూ. 2లక్షల రుణమాఫీకి అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం నాగులపాటి అన్నారం గ్రామంలోని రైతువేదికలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రుణమాఫీ కాని రైతుల ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు వివరాలను రైతుభరోసా యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కోసం 30మంది రైతుల దరఖాస్తులను రైతుభరోసా యాప్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణి, మురళి, రైతులు పాల్గొన్నారు.

తాళ్లసింగారంలోని రైతు వేదికలో..

నూతనకల్ : ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీకి అర్హులైన రైతుల నుంచి వ్యవసాయ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. రైతుభరోసా యాప్‌లో రైతుల వివరాలను నమోదు చేయడం కోసం తాళ్లసింగారంలోని రైతువేదికలో బుధవారం రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. రుణమాఫీ కాని రైతుల ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు వివరాలను రైతుభరోసా యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మురళిబాబు మాట్లాడారు. రుణమాఫీ కోసం 28మంది రైతుల దరఖాస్తులను రైతుభరోసా యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



ఉద్యోగులను సన్మానిస్తున్న చైర్‌పర్సన్

సూర్యాపేట : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, వారు ఎక్కడ పనిచేసినా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయం నుంచి బదిలీ అయిన ఉద్యోగులకు బుధవారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్, మున్సిపల్ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ అయిన మున్సిపల్ ఈఈ జీకేడీ ప్రసాద్, ఏఈలు వరుణ్ కుమార్, సుమంత్, రాజిరెడ్డి, శేఖర్, జూనియర్ అసిస్టెంట్లు అజుముద్దీన్, లలిత, శాంతమ్మ, బిల్ కలెక్టర్ పిడమర్తి ప్రసాద్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఈఈ మేళ్లచెర్వు కిరణ్, డీఈ సత్యారావు, ఆర్వో కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ ఎస్ మాధవి, గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, మనోజ్, కాంట్రాక్టర్లు సయ్యద్ జలీల్ పాషా, బత్తుల సురేష్, మోత్కూరి సందీప్, దాసరి కిరణ్, యూసుఫ్ ఖాన్, శివరాత్రి రవి, బాబు రావు, శివరాత్రి కృష్ణయ్య, గోలి అంజయ్య, కె. రాంబాబు, కన్నెబోయిన మహేష్, ఎండి ఆరీఫ్, అశోక్, ఎస్‌డీ రహమాన్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాల ఎదుట పీడీఎస్‌యూ ధర్నా



స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భానుపురి : శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్‌ను వెంటనే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలోని శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనేక జిల్లాల్లో అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలని కోరారు. కరీంనగర్‌లో విద్యార్థి నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు, అభి, గోపి, మహేష్, నవీన్, పవన్, వినయ్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

సూర్యాపేటటౌన్ : విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్షాలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు బధవారం తెలంగాణ తల్లి విగ్రహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడారు. సమగ్ర శిక్షా విభాగంలో 15 ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 22వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటరమణ, శ్రీనివాస్, సయ్యద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువు తయారీలో వేగం పెంచాలి



సూర్యాపేట రూరల్ : డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



పరీక్ష సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

సూర్యాపేట రూరల్ : తడి, పొడి చెత్తతో సేంద్రియ ఎరువును వేగంగా తయారు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీకి చెందిన జమున నగర్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీలో సేకరించిన వ్యర్థ పదార్థాలతో తడి, పొడి చెత్తను వేరు చేసి వాటితో సేంద్రియ ఎరువులను ఎక్కువ మొత్తంలో తయారు చేసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో రీ సైక్లింగ్ చేసుకొని ఆదాయాన్ని సృష్టించుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. రోజు వారీ చెత్త సేకరణ వివరాలను నమోదు చేసుకొని దాని ఆధారంగా సేంద్రియ ఎరువు తయారు చేసుకునేలా ప్రయత్నించాలన్నారు. అంతకుముందు జమున నగర్‌లోని డాగ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. వీధి కుక్కలను తీసుకొచ్చి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయాలని, వాటికి సరైన ఆహారం అందించాలన్నారు. వారం అనంతరం కుక్కలను వదిలి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

భానుపురి : కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరపాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని యన్ఐసీ సెంటర్‌లో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జూనియర్ అసిస్టెంట్‌లకు నిర్వహించిన కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ పరీక్షకు 54 మందికి 38 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఈడీ ఎం గఫార్, అర్షద్, లావణ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

ఆత్మకూర్ (ఎస్) : సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మూలం విద్య అని జిల్లా బాలల పరిరక్షణ అధికారి షేక్ మీరా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా మోడల్ స్కూల్‌లో బాలికలకు పిల్లల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బాలికలు పాఠశాల దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్ఓ సరస్వతి, మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, నజిత, రమ్య, వసంత, రాధిక, సైదమ్మ, ఫర్వీన్ సుల్తానా, నాగమ్మ, లక్ష్మీప్రసన్న, గురువయ్య, బాల రక్ష భవన్ అధికారులు మీరా, శ్రీలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

29, 30న క్రీడాపోటీలు

తుంగతుర్తి : వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 29, 30 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎస్‌జీ ఎఫ్ మండల చైర్మన్, ఎంఈఓ బోయిని లింగయ్య కోరారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మండల స్థాయి క్రీడలను పానుగంటి సుమతీదేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో అండర్ 14, 17 బాల, బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సామేల్ హాజరవుతారని తెలిపారు. ఆయనతో పాటు పీడీ యాకయ్య, తదితరులు ఉన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం జెడ్పీహెచ్ఎస్‌లో డైనింగ్ హాల్‌కు, ప్రాథమిక పాఠశాలలో తరగతి గది నిర్మాణానికి బుధవారం అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి అండెం ఫౌండేషన్ వారు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అండెం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అండెం మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు అండెం వెంకట్‌రెడ్డి, బద్దం గౌతమ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సునీతరాణి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, దేవేందర్, నరేందర్, లక్ష్మి, రేణుక, గ్రామస్తులు కుంట దయాకర్, ఉప్పలయ్య, హరీష్, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళి



భానుపురి : నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : చిల్పకుంట్లలో..

భానుపురి : విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన వారి స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగ జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, కడెం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వనం సోమయ్య, పులసరి వెంకట ముత్యం, గాజుగళ్ల ముత్తయ్య, కల్లేపల్లి భాస్కర్, గుండు సైదులు, కిన్నెర వెంకన్న, జంపాల స్వరాజ్యం, కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

చివ్వెంల : నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఉద్యమంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో పోలీసుల కాల్పుల్లో మరణించిన విష్ణువర్ధన్, బాలస్వామి, రామకృష్ణలకు బుధవారం కుడకుడలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, కారింగుల వెంకన్న, పీడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్, చంద్రకళ, రాంజీ, గులాం, జయమ్మ, సంతోషి మాతా, పద్మ, యల్లమ్మ, మోహన్, బాలస్వామి, శంకర్, జయమ్మ, విజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నూతనకల్ : విద్యుత్ అమరవీరులకు చిల్పకుంట్లలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. నాటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలు, సంస్కరణలను వ్యతిరేకిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ధర్నాలో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలు పోలీసుల కాల్పుల్లో అమరులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ శ్రీను, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కూసు సైదులు, బత్తుల తిరుమలేష్, బాణాల విజయ్‌రెడ్డి, ముండ్ల సంజీవ, ఉప్పుల వెంకన్న పాల్గొన్నారు.



చివ్వెంల : కుడకుడలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దాడులను అరికట్టాలని కొవ్వొత్తుల ర్యాలీ



కుడకుడలోని పీఎన్ఆర్ టౌన్‌షిప్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చివ్వెంల : దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బుధవారం రాత్రి కుడకుడ పీఎన్ఆర్ టౌన్‌షిప్‌లో మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మ, దేగల విమలకుమారి, రజిత, నారాయణ, ఉమ, శైలజ, అభినవ, జ్యోతి, గీత, రమ, సావిత్రి, సరోజ, దివ్య, భవాని, సంధ్య, చైతన్య, సునీత, రాథోడ్, వెంకటమ్మ పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలి

భానుపురి : మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ శిరోమణి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. గురువారం పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో 60 ఫీట్ల రోడ్డు నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, పీడీఎస్‌యూ నాయకులు విజయ్, ప్రవీణ్, పీఓడబ్ల్యూ హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, పావని, సంతోషి మాత, సయ్యద్ రేష్మ, ఎల్లమ్మ, నాగమ్మ, పద్మ, కల్పన, రేణుక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

మోరపాక ముత్తయ్యకు పలువురి నివాళి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న దామోదర్‌రెడ్డి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం తండ్రి ముత్తయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగరిగారి ప్రీతం, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయపల్లి రేఖ, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, మాజీ సర్పంచ్ మద్ది పద్మ, మేకల రాంబాబు, కుదురుపాక ఉదయ్, లునావత్ రవీందర్‌నాయక్, పులిచర్ల ప్రభాకర్ ఉన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

తిరుమలగిరి : ఎలక్ట్రిక్ బైక్‌లు ఇస్తామని ఒక్కొక్కరి నుంచి రూ.15 వేలు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు కడియం లింగయ్య బుధవారం బాధితులతో కలిసి డిమాండ్ చేశారు. బుధవారం బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బైక్ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు లింగయ్య, రహీం, కృష్ణ గౌడ్, సిద్ధప్ప, నవీన్‌కుమార్, జగన్, సీహెచ్.శ్రీనివాస్, ఉపేందర్, రాజేశ్వర్, నాగరాజు, యాదగిరి, మహేష్, నరేష్, హరీష్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టి కొడుతున్న యువకులు



వేడుకల్లో పాల్గొన్న సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట : శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు, చిన్నారులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీలలో జరగనున్న ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దూదిగామ ఉపేంద్ర కోరారు. కొమ్మాలలో బుధవారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ అనుకూల విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలు, విద్యార్థినులపై దాడులు పెరిగిపోయాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గూడ శోభ, ఎ.ఉపేంద్ర, బి.ఉపేంద్ర, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బయ్యం జయమ్మ కోరారు. బుధవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు వెంకటమ్మ, పద్మ, లక్ష్మి, ఎల్లమ్మ, సూరమ్మ, సురేఖ, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.